క్లుప్తంగా

ఎమ్మెల్యేను కలిసిన నగర పంచాయతీ కమిషనర్



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇస్తున్న నూతన కమిషనర్ మహేశ్వరరావు

దర్శి: దర్శి నగర పంచాయతీ నూతన కమిషనర్ వై. మహేశ్వరరావు గురువారం దర్శి శాసనసభ్యుడు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని శాసనసభ్యుడు మద్దిశెట్టి వేణుగోపాల్ ఆయనకు సూచించారు.

మహిళా రైతు సంఘాలతో బహుళ ప్రయోజనాలు

తాళ్లూరు: మహిళా రైతు సంఘాలతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని వ్యవసాయాధికారి ప్రసాదరావు అన్నారు. తాళ్లూరు రైతు భరోసా కేంద్రంలో గురువారం మహిళా రైతు సంఘాలతో ఆయన సమావేశమయ్యారు వ్యవసాయాధికారి మాట్లాడుతూ మహిళా పొదుపు సంఘాలు విజయం సాధించిన విధంగానే మహిళా రైతు సంఘాలు కూడా విజయ బాటలో నడిపించే విధంగా వీఏఏలు కృషి చెయ్యాలని కోరారు. మండలంలో 107 మహిళా రైతు సంఘాలు ఏర్పాటు చేశామని, ఒక్కో సంఘంలో 15 మంది సభ్యులు ఉంటారని చెప్పారు.

పొగాకు సాగులో మెళకువలు పాటించాలి

కొనకనమిట్ల: పొగాకు సాగు చేసే రైతులు మెళకువలు పాటించి నాణ్యమైన పంటను పండించాలని పొదిలి వేలం నిర్వహణాధికారి జి.గిరిరాజకుమార్, ఐటీసీ మేనేజర్ వెంకటేష్ అన్నారు. మండలంలోని సిద్ధవరంలో గురవారం పొగాకు రైతులకు పొగాకు సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. పొగ తోటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పొగాకు తోటలో తల తుంచి పిలక మందు వాడితే ఉపయోగం ఉంటుందన్నారు. ఆకు రెలుపులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, క్యూరింగ్‌లో మెళకువలు, క్యూరింగ్, మండె వేసే విధానం, గ్రేడింగ్ వంటి విషయాలపై అవగాహన కల్పించారు. తుఫాన్ కారణంగా పంట దెబ్బతిన్న రైతులకు రైతు సంక్షేమ నిధి నుంచి రూ.10 వేలు వడ్డీ లేని రుణం అందిస్తామని గిరిరాజకుమార్ తెలిపారు. ఎఫ్ఓ ఖాసీం, అరుణ, రహమత్‌బాష పాల్గొన్నారు.

గోదాదేవికి నీరాటోత్సవం

మార్కాపురం టౌన్: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలోని కంభం రోడ్డులో ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో 27వ పాశురం చదివి గోదాదేవి అమ్మవారికి నీరాటోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, యాపిల్ జ్యూస్, కొబ్బరి నీటితో అభిషేకాలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అమ్మవారిని అర్చకులు అరుణ్‌కుమార్ ఆచార్యులు ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఆలయ చైర్మన్ రావిపాటి రామారావు, ఉపాధ్యక్షులు ఎస్.రమేష్, ఆండాళ్ గోష్ఠి సభ్యులు నాగదివ్య, సరిత, సుందరి పాల్గొన్నారు.

ఎరువులు ఇష్టం వచ్చినట్లు వాడొద్దు

దర్శి: రైతులు సాగు చేస్తున్న పంటలకు విచక్షణారహితంగా ఎరువులు, పురుగుమందులు వాడి నష్టపోవద్దని ఆత్మ, జిల్లా వనరుల కేంద్రం సమన్వయకర్త, ప్రాజెక్టు డైరెక్టర్ అన్నపూర్ణ సూచించారు. దర్శి మండలంలో కంది, పత్తి, వరి, మొక్కజొన్న, శనగ, పొగాకు, మిరప పంటలు సాగు చేస్తున్న రైతులకు స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం పూర్తిస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సేంద్రియ, జీవన ఎరువుల వాడకాన్ని, పచ్చిరొట్ట పైరుల పెంపకాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. పత్తిలో చేపట్టాల్సిన సమగ్ర సాగు యాజమాన్య పద్ధతులు ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎన్‌వీఎస్ దుర్గాప్రసాద్ వివరించారు.

సమస్యలకు సత్వర పరిష్కారం

- ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్

కురిచేడు: గ్రామాల్లో ఉన్న సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమే గడప గడపకు మన ప్రభుత్వం లక్ష్యమని దర్శి శాసన సభ్యుడు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన గురువారం మండలంలోని ఆవులమంద, కొత్తూరు, ప్రతిజ్ఞాపురి కాలనీల్లో ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా, సిబ్బంది పనితీరుపై ప్రజలను ఆరా తీశారు. ప్రతిజ్ఞాపురి కాలనీకి వెళ్లే రోడ్డు నిర్మించాలని కాలనీ వాసులు కోరారు. ఆవులమంద కొత్తూరులో నీటి సమస్య ఉందని, ఆవులమందలో అదనపు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు అవసరమని తెలిపారు. అంతర్గత రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ సమస్యలు, నాంచారపురంలో విద్యుత్ లైన్లు తెగిపోతున్నాయని, కిందకు ఉన్నాయని ప్రజలు ఎమ్మెల్యేకు తెలిపారు. విద్యుత్ ఏడీఈ పిచ్చయ్యతో మాట్లాడి ఈ నెలాఖరులోపు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని, నాంచారపురంలో విద్యుత్ తీగలు పైకి కట్టాలని, మరమ్మతులు చేయాలని ఎమ్మెల్యే మద్దిశెట్టి ఆదేశించారు. అన్ని వర్గాల ప్రజలకు సహకారం అందిస్తూ వారి అభివృద్ధికి తోడ్పడుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. రాష్ట్ర ఫిషరీస్ అడ్వైజర్ షేక్ సైదా, దర్శి ఏఎంసీ చైర్మన్ వైవీ సుబ్బయ్య, వైస్ చైర్మన్ కేసనపల్లి నాగేశ్వరరావు, పెద్దవరం, కల్లూరు సర్పంచ్‌లు మారెళ్ల కాశీ చెన్నకేశవులు, నక్కా రామకృష్ణ, నాయకులు మేరువ పిచ్చిరెడ్డి, మేరువ సుబ్బారెడ్డి, గొట్టిపాటి బాలకోటయ్య, చిన్నపెద్దయ్య, గొట్టిపాటి బొల్లి కొండయ్య, వైవీ సుబ్బయ్య, బెల్లం చంద్రశేఖర్, తెల్లమేకల వెంకటేశ్వర్లు, గొట్టిపాటి రంగారావు, గొట్టిపాటి రాములు, గొట్టిపాటి వెంకటేశ్వర్లు, రోశయ్య పాల్గొన్నారు.



మహిళకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్

ప్రతి సమస్యకు పరిష్కారం

దర్శి: ప్రజాసమస్యల పరిష్కారం కోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టారని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. మండలంలోని త్రిపురసుందరీపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం రాత్రి జరిగింది. దర్శి ఎమ్మెల్యే ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో గ్రామాల్లో ప్రజాసమస్యలు తెలుసుకోగలుగుతున్నామని చెప్పారు. త్రిపురసుందరీపురంలో ఎక్కువగా వీధి కాలువలు, విద్యుత్ సమస్యలున్నాయని, వాటన్నింటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపిస్తామని ప్రజలు ధీమా వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామాన్ని సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి కృషి చేస్తున్నారన్నారు. మండల పార్టీ కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, ఏఎంసీ చైర్మన్ వైవీ సుబ్బయ్య, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, సర్పంచ్ అమల, ఎంపీడీఓ కుసుమకుమారి, సర్పంచ్‌లు రామారావు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్

సంక్రాంతికి పెరిగిన రంగుల డిమాండ్



విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన వివిధ రకాల రంగులు

గిద్దలూరు రూరల్: సంక్రాతి పండగ సందర్భంగా వివిధ రకాల రంగులకు మార్కెట్లో డిమాండ్ పెరిగింది. పండగను ఆనందంగా జరుపుకునేందుకు దూర ప్రాంతాల నుంచి బంధువులు వచ్చారు. పండగ దగ్గర పడుతున్న కొద్దీ ప్రజల్లో నూతనోత్సాహం ప్రారంభమైంది. సంక్రాంతి ముగ్గుల పండగగా పేరుంది. ఇళ్ల ముంగిట కలాపి చల్లి వివిధ రకాల ముగ్గులు వేయడం ఆనవాయితీగా మారింది. ఇరుగు పొరుగు వారు పోటాపోటీగా ముగ్గులు వేసి మురిసిపోతుంటారు. కొందరు మహిళలు తెల్లవారు జామున నుంచే ఇళ్ల ముందు చలిని సైతం లెక్క చేయకుండా మంచు ముత్యాల్లాంటి తెల్లని ముగ్గుతో రంగవల్లులు తీర్చిదిద్దుతున్నారు.

అందుబాటులో రంగులు

సంక్రాంతి పండగ వస్తుందంటే మార్కెట్లో ప్రజలకు రక రకాల రంగులు అందుబాటులోకి తీసుకొస్తారు. ప్రధానంగా మహిళలు, యువతులు రంగుల ముగ్గుపొడులు ఇష్టంగా కొనుగోలు చేస్తుంటారు. ముగ్గులు వేసే సీజన్ సంవత్సరం మొత్తం మీద ఇదే కనుక తమ కళా ప్రతిభను ప్రదర్శించి రంగు రంగుల ముగ్గులు తమ ఇళ్ల ముంగిళ్లలో తీర్చిదిద్దుతారు. గిద్దలూరు పట్టణంలోని పలు వీధుల్లో కొత్త కొత్త దుకాణాలు వెలిశాయి. తెల్ల ముగ్గు పిండితో పాటు రంగులు కలిపిన ముగ్గు పిండికి కూడా డిమాండ్ పెరిగింది. అలాంటి ముగ్గు పిండి పావు కిలో రూ.20 చొప్పున వ్యాపారులు విక్రయిస్తున్నారు. కిలో రూ.70 చొప్పున ముగ్గుపిండి కలిపిన రంగు పొడిని కిలో రూ.40 చొప్పున విక్రయిస్తున్నారు.

గిద్దలూరు రూరల్: ముగ్గుల పోటీలు సంక్రాంతి పండగకు చిహ్నాలని ఎంపీపీ కడప లక్ష్మి అన్నారు. నరవ రోడ్డు శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఇటువంటి ముగ్గుల పోటీలు మన సంప్రదాయానికి అద్దం పట్టేలా ఉంటాయన్నారు. రంగు రంగుల ముగ్గులు సంక్రాంతి పండగ రోజు ప్రతి ఇంటి ముందు వేయడం ఆచారమన్నారు. గెలుపొందిన వారికి టోపి రమణ, సోమయ్యల ఆర్థిక సాయంతో బహుమతులు ఎంపీపీ అందజేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు మోహన్‌రావు, ఆంజనేయులు, బండారు ఆదిలక్ష్మి, నిర్మలాదేవి, కమిటీ నిర్వాహకులు యర్రారెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: పట్టణంలోని విశ్వభారతి స్కూల్ ఆవరణలో సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ రంగస్వామిరెడ్డి, ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మిల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీల కారణంగా పాఠశాల ఆవరణ మొత్తం వివిధ రంగులతో వేసిన ముగ్గులు చూపరులను అబ్బురపరిచాయి. ఆనందోత్సాహాల మధ్య హరిదాసులు, గంగిరెద్దుల వేషధారణలు, గాలిపటాలు, కోలన్న వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



విశ్వభారతి స్కూల్ చిన్నారులు



విజేతలకు నగదు అందజేస్తున్న ఎంపీపీ లక్ష్మి

యర్రగుంట్లలో నీటిసమస్య పరిష్కారం

- ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు

కొమరోలు: గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం యర్రగుంట్లలో నీటి సమస్యను పరిష్కారానికి కృషి చేశానని గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు అన్నా వెంకట రాంబాబు అన్నారు. మండలంలోని అల్లినగరం పంచాయతీ పరిధి యర్రగుంట్లలో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా గురువారం గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు ఇంటింటికీ నీటి కుళాయి పథకాన్ని ప్రారంభించారు. జిల్లా పరిషత్ నిధుల నుంచి రూ.15 లక్షలు, జలజీవన్ మిషన్ నుంచి రూ.12 లక్షలు.. మొత్తం రూ.27 లక్షలతో ఇంటింటికీ నీటి పథకాన్ని గ్రామంలోని 134 గృహాలకు అందించారు. ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు యర్రగుంట్లలో శిలాఫలకానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నీటి పథకాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే రాంబాబు మాట్లాడుతూ గతంలో గ్రామ ప్రజల ద్వారా మంచినీటి సమస్య తెలుసుకున్నానని, ఆ సమస్యకు అనుగుణంగా నీటిసమస్యను తీర్చినట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను గ్రామస్థాయిలో తీరుస్తున్నామన్నారు. నవరత్నాల పథకాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడమే కాకుండా పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వలంటీర్ల ద్వారా చేరవేస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష టీడీపీ నాయకులు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి మాట్లాడాలన్నారు. జెడ్పీటీసీ సారె వెంకట నాయుడు, సర్పంచ్‌లు బండారు రత్నాలు, హటేల్ పీరా, ఎంపీటీసీలు రమణయ్య, సుభానీ, వైఎస్సార్ సీపీ నాయకులు బంగారు విశ్వరూపం, వెంగయ్య చౌదరి, సుభానీ, గజ్జలకొండ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో నరసయ్య పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి రూ.7 లక్షల చెక్కు



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

బేస్తవారిపేట: ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రూ.7 లక్షల చెక్కును ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు గురువారం అందజేశారు. మండలంలోని చెరుకుపల్లెలో గతేడాది జూలై 4వ తేదీన పేరూరి చిన్న వెంకటయ్య అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.7 లక్షల చెక్కును మృతుడి కుమారుడు పేరూరి గురువెంకటసాయికి ఎమ్మెల్యే బేస్తవారిపేట ఎంపీడీఓ కార్యాలయంలో అందజేశారు.

నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

తాళ్లూరు: నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యంగా విద్యుత్ సిబ్బంది పనితీరు మెరుగుపరచుకోవాలని ఆ శాఖ ఈఈ ఎస్‌ఏ అబ్దుల్ కరీం అన్నారు. తాళ్లూరు విద్యుత్ సబ్ స్టేషన్‌లో గురువారం విద్యుత్ సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఈఈ అబ్దుల్ కరీం మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది ఉదయం 8 గంటలకు ఆపరేషన్ కార్యాలయంలో హాజరై ఆ రోజు చేయాల్సిన పని విధానంపై చర్చించి విధులకు హాజరు కావాల్సి ఉంటుందని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన పనులు ఎప్పటికప్పుడు పరిశీలించి డ్యామేజి పోల్స్, లైన్స్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యుత్ బిల్లుల వసూలు నూరు శాతం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. మీటర్ సీలింగ్‌లు త్వరలో పూర్తి చేసి పూర్తిస్థాయిలో విద్యుత్ చోరీని అరికట్టనున్నట్లు తెలిపారు. విద్యుత్ బిల్లులు ప్రజలు సకాలంలో చెల్లించి నాణ్యమైన విద్యుత్ సరఫరాకు సహకరించాలని ఈఈ కోరారు. ఏడీఈ పిచ్చయ్య, ఏఈ వీరబ్రహ్మం పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి

గిద్దలూరు రూరల్: పట్టణంలోని కాశినాయన నగర్ శ్రీ రామక్రిష్ణ ధ్యాన మందిరంలో గురువారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలు వీధుల్లో స్వామి వివేకానందుడి చిత్రపటంతో ఊరేగించారు. వేమన సేవా సంస్థ అధ్యక్షుడు పి.హనుమంతారెడ్డితో పాటు ఎం. వంశీకృష్ణ, క్రిష్టారెడ్డి వంటి పలువురు వక్తలు మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతిని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మండలంలోని వెల్లుపల్లెలో రామకృష్ణ ధ్యాన మందిరంలో కాశిరెడ్డి ఆధ్వర్యంలో వివేకానందుడి జయంతి నిర్వహించారు. ఎన్‌సీసీ విద్యార్థులు పట్టణంలోని వివేకానందుడి చిత్రపటంతో ర్యాలీ చేశారు.

త్రిపురాంతకం: స్వామీ వివేకానంద జయంతిని సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. త్రిపురాంతకం బాలవిహార్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో వివేకానందుని స్ఫూర్తిగా తీసుకుని యువత, విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. దేశ విదేశాల్లో భారతీయ సంస్కృతిని చాటిన వారు, స్వాతంత్ర్య సమరయోధులకు ఆదర్శమూర్తని ప్రముఖులు అభిప్రాయపడ్డారు. సమరసత కార్యకర్తలు కె.పిచ్చయ్య, ఎస్‌వీ నారాయణరెడ్డి, అనిల్‌కుమార్, శ్రీను, రాజబాబు ఉన్నారు.

మార్కాపురం టౌన్: దేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాల్లో చాటిన మహనీయుడు స్వామి వివేకానంద.. అని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలల సెక్రటరీ కృష్ణచైతన్య అన్నారు. కిట్స్ కళాశాలలో వివేకానంద జయంతి గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ప్రభుత్వం వివేకానందుని పుట్టిన రోజున జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహిస్తోందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రంగనాయకులు, అధ్యాపకులు అనీల్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వంశీకృష్ణ

జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

స్వామి వివేకానంద జయంతి వేడుకలను జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం చంద్రశేఖర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. దేశ గొప్పతనం, వేదాంత, యోగాతత్వ శాస్త్రాల్లో సమాజంపై అత్యంత ప్రభావం కలిగించిన గొప్ప వ్యక్తన్నారు. వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేశారు.

పరివర్తనతోనే సమాజంలో గుర్తింపు

పుల్లలచెరువు: పరివర్తనతోనే సమాజంలో గుర్తింపు వస్తుందని ఎస్ఈబీ సీఐ వెంకట రమణ అన్నారు. మండలంలోని పెద్ద పీఆర్‌సీ తండా, నరజాముల తండాలో ఎస్పీ, ఎస్ఈబీ ఎస్పీ ఆదేశాలపై ఈఏఎస్ ఆధ్వర్యంలో గురువారం కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు సీఐ తెలిపారు. ప్రస్తుతం తండాలో ఉన్న గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులు చదువుతున్నారని, తండాల్లో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమాజంలో మార్పుతోనే మౌలిక వసుతులు సమకూరడంతో పాటు మంచి మార్గంలో పయనించేందుకు వీలుంటుందన్నారు. వై.పాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల్లో నాటుసారా తయారు చేసినా, విక్రయించినా తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. దాడుల్లో పుల్లలచెరువు, దోర్నాల, యర్రగొండపాలెం ఎస్ఐలతో పాటు ఎస్ఈబీ సిబ్బంది పాల్గొన్నారు.



గిరిజనులనుద్దేశించి మాట్లాడుతున్న ఎస్ఈబీ సీఐ వెంకట రమణ

ఉద్యోగులు సమయపాలన పాటించాలి

పుల్లలచెరువు: గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రజలకు జవాబుదారీగా ఉంటూ సమయపాలన పాటించాలని తహసీల్దార్ దాసు అన్నారు. గురువారం మండలంలోని పిడికిటివానిపల్లి సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో పలు రికార్డులు, ఉద్యోగుల హాజరు పట్టీని పరిశీలించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఉద్యోగులు తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు వేయాలని చెప్పారు. వలంటీర్లు సహకారంతో గ్రామంలో అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు.

నిత్యాన్నదానానికి దాతల విరాళం

పెద్దారవీడు: మండలంలోని దేవరాజుగట్టు సమీపంలో వెలసిన శ్రీ కాశినాయన ఆశ్రమంలో రోజూ 50 మంది నిరుపేదలకు అన్నదానం చేసేందుకు రూ.5 వేల విరాళం మార్కాపురానికి చెందిన విశ్రాంతి ప్రిన్సిపాల్ ముతకపల్లి రామిరెడ్డి, ఆశ్రమం కోశాధికారి సనిశెట్టి ఆదినారాయణలు ఆశ్రమం కమిటీ సభ్యులకు గురువారం అందజేశారు. రామిరెడ్డి జన్మదినం సందర్భంగా 50 మందికి అన్నదానం చేశారు. అనంతరం రామిరెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఆశ్రమం చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గిద్దలూరు రూరల్: శ్రీ వివేకానంద విద్యా సంస్థలకు చెందిన 1983–88 సంవత్సరాలకు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం గురువారం పట్టణంలోని శారదా టవర్స్ ఆవరణలో నిర్వహించారు. సమాజసేవలో పాటుపడుతున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బీఎస్ నారాయణరెడ్డి, ఎం.రాంభూపాల్‌రెడ్డితో పాటు మాజీ సైనికులను వారు సన్మానించారు. పూర్వ విద్యార్థులంతా కలిసి ఒక చోట చేరడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు తులసిబాబు, హనుమంతారెడ్డి పాల్గొన్నారు.

నేడు ఉపాధి పనులపై ప్రజావేదిక

యర్రగొండపాలెం: మండలంలో చేపట్టిన ఎన్ఆర్ఈజీఎస్ పనులపై శుక్రవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రజా వేదిక ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో రంగసుబ్బరాయుడు గురువారం తెలిపారు. ప్రజలు, ఉపాధి వేతనదారులు, మేట్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

ఇళ్లకు వెళ్లి రేషన్ ఇవ్వాలి

పుల్లలచెరువు: ప్రతి ఎండీఎం ఆపరేటర్ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి రేషన్ అందజేయాలని తహసీల్దార్ దాసు సూచించారు. గురువారం మండలంలోని గంగవరం, పీవీపల్లి, పుల్లలచెరువు రేషన్ షాపులు, ఆపరేటర్ల వాహనాలను ఆయన తనిఖీ చేశారు. గ్రామాల్లో కొందరు రేషన్ ఇవ్వకుండా లబ్ధిరులకు నగదును ఇవ్వడంతో పాటు ఇళ్ల వద్దకు రాకుండా ఎక్కడో సెంటర్‌లో ఉంచి రేషన్ ఇస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు.

ఇన్‌స్పైర్ అవార్డుకు ఉప్పలపాడు విద్యార్థి ఎంపిక

పొదిలి రూరల్: పొదిలి మండలం ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి ఎం.రామ్‌చరణ్ జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికైనట్లు హెచ్‌ఎం వై.వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 16 మండలాల నుంచి విద్యార్థులు పోటీ పడగా భౌతిక శాస్త్రంలో రామ్‌చరణ్ తయారు చేసిన కర్మాగారాల నుంచి కాలుష్యపు నీరును మంచినీరుగా మార్చే ప్రక్రియ ప్రాజెక్టు జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రాజెక్టుగా ఎంపికైందన్నారు. రామ్‌చరణ్‌ను హెచ్‌ఎం వెంకట్రావు, ఉపాధ్యాయుడు ఎస్‌కే చాన్‌బాషా అభినందించారు.

న్యాయం జరిగితేనే హైవే నిర్మాణానికి సహకారం

తాళ్లూరు: గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటులో భూములు కోల్పోతున్న రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగితేనే హైవే నిర్మాణానికి సహకరిస్తామని రెవెన్యూ అధికారులకు రైతులు స్పష్టం చేశారు. తాళ్లూరు రైతు భరోసా కేంద్రంలో గురువారం హైవేలో భూములు కోల్పోతున్న రైతులకు గ్రామ సభ నిర్వహించారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డిలు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం విషయమై ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ కలెక్టర్‌తో చర్చించి రూ.12 లక్షల వరకు పెంచినట్లు తెలిపారు. మరో 11 శాతం వరకు కేంద్ర ప్రభుత్వం పెంచవచ్చన్న విషయాన్ని రైతులు సభ దృష్టికి తెచ్చారు. దీంతో పాటు బోర్లకు, పైప్‌లైన్స్, ఉద్యాన పంటలు కోల్పోతున్న పలువురు పేర్లు జాబితాలో లేవని, వాటిని కూడా సవరించి పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని కోరారు. రైతులు ఒప్పుకున్న ప్రకారం వారి ఆధార్, పాస్ పుస్తకం, పాన్, బ్యాంకు అకౌంట్ వివరాలు అందజేయాలని డిప్యూటీ తహసీల్దార్ ఇస్మానియేల్ రాజు కోరారు. తమకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు సహకరించేది లేదని రైతులు సభ నుంచి వెళ్లిపోయారు. వీఆర్‌ఓ చంద్ర, ఎస్.మల్లికార్జునరావు పాల్గొన్నారు.

చేయూత లబ్ధిదారులకు రుణాలు

ముండ్లమూరు: వైఎస్సార్ చేయూత పథకంలో అర్హత ఉన్న లబ్ధిదారులను గుర్తించి వారి అవసరాలకు అనుగుణంగా రుణాలు మంజూరు చేయాలని మండల పశువైద్యాధికారి విజయలక్ష్మి అన్నారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి కార్యాలయంలో గురువారం దళిత బహుజన రీసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో దళిత ఆదివాసి మహిళలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా లబ్ధి పొందుతున్న వారికి గేదెలు, గొర్రెలు, మేకలు కొనుగోలుకు అదనంగా బ్యాంక్ రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు. సమావేశంలో ఏపీఎం హనుమంతరావు, దళిత బహుజన రీసోర్స్ సెంటర్ మండల కమ్యూనిటీ మొబలైజర్ గోపనబోయిన వెంకట్రావు, సీసీలు గురవయ్య, మోహనరావు, మహిళలు పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న పశువైద్యాధికారి

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

దర్శి: కళాంజలి ఈవెంట్ వారు నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. గురువారం ముగ్గుల పోటీలు బిజ్జం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముగ్గుల పోటీలను మండల వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి ప్రారంభించారు. ఇండ్లా రమేష్, నాగార్జునరెడ్డి, కేసర లక్ష్మీరెడ్డి పర్యవేక్షించారు.

Paper Publication (Substituted Service) FORM NO.14 [See Regulation-33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER -II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, VISAKHAPATNAM-530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/244/2017 — 20-12-2022

UNION BANK OF INDIA, Parchoor Branch, Prakasam District
Versus
M/s. SATYADEVA TOBACCO COMPANY & Others

To,
(CD3) **Smt.Nalluri Nageswaramma,** W/o Subba Rao, Flat No.302, Satya Arcade, Backside of St.Paul High School, Hakimpeta, Old Boinapalli, Secunderabad, Telangana.
(CD4) **Smt.Nalluri Sudharani,** W/o Late Rajsekhar, C/o Karanam Krishna Murthy, Muppavaram Road, Inkollu (Post) and Mandal, Prakasam District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL VISHAKHAPATNAM** in OA/110/2016 an amount of **Rs.2,64,74,068/- (Rupees Two Crore Sixty Four Lakh Seventy Four Thousand Sixty Eight Only)** along with pendentelite and future interest @12.65% p.a. with monthly rests from 11.02.2016 till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on **01/02/2023 at 10:30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid, you will be liable to pay.
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

(Given under my hand and the seal of the Tribunal, on this date 20/12/2022)

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

Paper Publication (Substituted Service) FORM NO.14 [See Regulation-33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER -II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, VISAKHAPATNAM-530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/18/2020 — 13-12-2022

UNION BANK OF INDIA, Ravinuthala Branch, Prakasam District
Versus
Sri Yedlapalli Subba Rao & others

To,
(CD1) **Sri Yedlapalli Subba Rao,** S/o Venkateswarulu, R/o Anubroluvaripalem Village, Korisapadu Mandalam, Prakasam District
(CD2) **M/s Ravi Rangaiah Cold Storage Pvt. Ltd.,** Rep by its Managing Director/ Authorized Signatory, Naguluppalapadu Village & Mandalam, Prakasam District
(CD3) **Ravi Hari Babu,** S/o Ravi Rangaiah, D.No 3-66, Pamidipadu, Korisapadu, Prakasam District

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL VISHAKHAPATNAM** in OA/844/2018 an amount of **Rs.15,74,875/- (Rupees Fifteen Lakhs Seventy Four Thousand Eight Hundred Seventy Five Only)** along with pendentelite and future interest @10.50% per annum with half yearly rests from 28.06.2018 till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on **17/01/2023 at 10:30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid, you will be liable to pay.
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

(Given under my hand and the seal of the Tribunal, on this date 13/12/2022)

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer